జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం | 24 | జూన్ | 2025 | పేజీలు: 13

### నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి
కలెక్టర్ ప్రతీక్ జైన్
2




# నార్సింగిలో భారీగా డ్రగ్స్ పట్టివేత



**అల్కాపూరి టౌన్షిప్ లోని అపార్ట్మెంట్పై నార్సింగి పోలీసుల దాడులు**

**ఒక నైజీరియా తో పాటు మరో ఇద్దరు నిందితులు అరెస్ట్**

**30 లక్షల విలువ చేసే కొకైన్,ఎస్టిపి పిల్స్,6 సెల్ ఫోన్లు స్వాధీనం**

**గోవా నుండి డ్రగ్స్ తీసుకొచ్చే హైదరాబాద్ లో విక్రయిస్తున్న ముఠా**

**డ్రగ్స్ అమ్మినట్లు, వాడినట్లు ఎవరికైనా అనుమానం వచ్చిన పోలీసులకు సమాచారం ఇవ్వాలి: రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్**



**రాజేంద్రనగర్, జూన్ 23 (ప్రజా జ్యోతి):** ఓ అపార్ట్మెంట్లో డ్రగ్స్ విక్రయిస్తున్నారని పక్క సమాచారంతో నార్సింగి పోలీసులు, నార్కోటెక్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద ..మిగతా 2లో

## ప్రజల ప్రభుత్వంగా భరోసానిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**


**పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం**

**అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన ప్రజలు**

**నియోజకవర్గంలో 20 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం**

**యాచారం, జూన్ 23 (ప్రజాజ్యోతి):** గ్రామాల సత్వర అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందేలా పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం..మిగతా 2లో



## శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ , జూన్ 23 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి బోనాల జాతరకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. సోమవారం మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ ల ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యార్, సహాయ కమిషనర్, దేవాలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి ప్రధాన అర్చకులు రామతీర్థ శర్మలు ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ నెల 29వ తేదీన అమ్మవారి ఎదుర్కోలు కార్యక్రమం ఉంటుందని, జూలై 13న బోనాలు, 14న ..మిగతా 2లో

## ప్రజల ప్రభుత్వంగా భరోసానిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**మొదటి పేజీ తరువాయి...**

మంతన్ గౌరెల్లి, మాల్, నల్లవెల్లి, తమ్మలోనిగూడ, చింతపట్లలలో రూ.2 కోట్ల 36 లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడీల నిర్మాణానికి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాల్ లో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల్లో పర్యటిస్తున్న క్రమంలో ప్రధానంగా ప్రజలంతా నీటి సమస్యను ఇళ్ల సమస్యను తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా మొదటి విడతలో ఇంటి స్థలం ఉన్నవారికి ఇళ్లు ఇచ్చామని తర్వాత విడతలో ఇంటి స్థలంతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామన్నారు. మొత్తం నాలుగు విడతల్లో నియోజకవర్గంలో 20 వేల ఇళ్ళ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ఇతర సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేకూర్చుతుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్న భరోసాను ప్రజల్లో కలిగిస్తుందన్నారు.

బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలు ఇవ్వదని.. రైతాంగం అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ అని రైతుల సంక్షేమానికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఉన్నవారు లేనివారు అని వ్యత్యాసాలు తీసుకొస్తున్నారని అలాంటి వాటికి అవకాశం లేకుండా ప్రతి మండలానికి పూర్తిస్థాయిలో ఇద్దరు గెజిటెడ్ అధికారులు చొప్పున నియమించామని వారి పర్యవేక్షణ ఉంటుందన్నారు. నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారులంతా ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. గ్రామాల్లో ఉత్పన్నమవుతున్న నీటి సమస్యను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకోగా సరైన సమాధానం లేకపోవడంతో అధికారులతో చర్చించి. పూర్తిస్థాయిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీలు రామకృష్ణ , శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి జ్యోతి అరవింద్, లక్ష్మీపతి గౌడ్, మాజీ సర్పంచ్ కవిత శేఖర్, సరిత పాండు రంగారెడ్డి, బిలకంటి శేఖర్ రెడ్డి, మూడెడ్ల వెంకటరెడ్డి, అమృత సాగర్, వరికుప్పల సుధాకర్ , పోలమోని రామకృష్ణ, బట్టు శ్రీనివాస్, లిక్కి వెంకటరెడ్డి, పంచాయతీ రాజ్ డిఇ శ్రీనివాస్, తహశీల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో బాల శంకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం



**మొదటి పేజీ తరువాయి...**

రంగం కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రికి వివరించారు. లక్షల మంది పాల్గొనే ఈ బోనాల జాతరకు ఎక్కడ భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# నార్సింగిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**మొదటి పేజీ తరువాయి...**



నుండి 30 లక్షల విలువ చేసే కొకైన్ మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకున్న ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్కాపురి టౌన్షిప్ లో చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తెలంగాణ నార్కోటిక్ పోలీసులు, నార్సింగి పోలీసులు కలిసి నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్కాపురి టౌన్షిప్ లో ఉన్న అపార్ట్మెంట్లో పక్క సమాచారంతో తనిఖీలు నిర్వహించడం జరిగింది,107 గ్రాముల కొకైన్,25 గ్రాముల ఎక్టిపి పిల్స్ సీజ్ చేయడం జరిగిందని అన్నారు. స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల విలువ 30 లక్షల వరకు ఉంటుందన్నారు. అక్కడే ఉన్న ముగ్గురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఆ ముగ్గురు నిందితులలో ఒక నిందితుడు నైజీరియా కు చెందిన చుక్వమేక విన్సోమ్ ఒనికాతో మణికొండ కు చెందిన గోపిశెట్టి రాజేష్, రాజమండ్రి కి చెందిన బొమ్మ దేవర వీర రాజు లు ఇద్దరికీ ముందే పరిచయం ఉందని వీరిద్దరూ నైజీరియన్ వద్ద డ్రగ్స్ కొని వాడే వారన్నారు. ముగ్గురు కలిసి డ్రగ్స్ వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని సోమవారం నైజీరియన్ చెందిన వ్యక్తి గోవా నుండి డ్రగ్స్ తీసుకు వచ్చాడని పక్క సమాచారం రావడంతో ముగ్గురిని అరెస్టు చేసి డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నైజీరియాని చెందిన ఒనికా అనే వ్యక్తి గత 2022 సంవత్సరంలో నకిలీ పాస్ పోర్ట్ తో, స్టూడెంట్ వీసా పై ఇండియాకు వచ్చాడని అప్పట్లో ఇతనిపై పాస్ పోర్ట్, వీసా సిజ్ చేసి కేసు కూడా నమోదు అయిందన్నారు. అనంతరం గోవాకు వెళ్లి అక్కడ డ్రగ్స్ వ్యాపారులతో పరిచయాలు పెంచుకొని తిరిగి 2023లో పాస్ పోర్ట్ తీసుకుని నైజీరియన్ వెళ్ళిపోవడం జరిగిందన్నారు. అనంతరం అతని పేరుపై ఒరిజినల్ పాస్ పోర్ట్ తీసుకుని తిరిగి నైజీరియన్ నుండి 2024 లో గోవాకు రావడం జరిగిందని అక్కడినుండి డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నాడు.నైజీరియా కు చెందిన చుక్వమేక విన్సోమ్ ఒనికాతో మణికొండ కు చెందిన గోపిశెట్టి రాజేష్, రాజమండ్రి కి చెందిన బొమ్మ దేవర వీర రాజు లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 107 గ్రాముల కొకైన్,25 గ్రాముల ఎక్టిపి పిల్స్,6 సెల్ ఫోన్లు సీజ్ చేయడం జరిగిందన్నారు.

డ్రగ్స్ అమ్ముతున్నట్లు, వాడుతున్నట్లు ఎవరికైనా అనుమానం వచ్చిన పోలీసులకు సమాచారం అందించాలి అన్నారు. ఎలాంటి సమాచారం ఉన్న డ్రగ్స్ కంట్రోల్ నెంబర్ 8712671111, సమాచారం ఇవ్వొచ్చని అంతేకాకుండా 1908 ఫోన్ చేసిన ప్రజలకు సమాజానికి సహాయం చేసిన వారు అవుతారన్నారు. ప్రతి ఒక్కరు డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రంగా మార్చడంలో ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలన్నారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 23(ప్రజా జ్యోతి):** మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుంచి 26 వరకు నిర్వహించనున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. వారం రోజుల పాటు చేపట్టే కార్యక్రమాల విజయవంతానికి చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ వికారాబాద్ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను గుర్తించి, వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఎవరు కూడా పెడదోవ పట్టకుండా భావి పౌరుల భవిష్యత్తును కాపాడాలని హితవు పలికారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడకుండా అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేసి అవి క్రియాశీలకంగా పని చేసేలా చూడాలన్నారు. రానున్న రోజుల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని స్కూళ్ళు, కాలేజీలలో ప్రదర్శించాలని, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలను జాగృతం చేయాలన్నారు. ఈ నెల 25 మాదకద్రవ్యాల నియంత్రణ అంశం పై పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని అన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల గురించి ప్రజలు సమాచారం అందించేందుకు వీలుగా వివిధ టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిని గుర్తించి, ఆ వ్యసనం బారి నుండి బయటపడేలా వారిని డీఅడిక్షన్ కేంద్రాలలో చేర్పించి తగిన చికిత్స జరిపిస్తూ కౌన్సిలింగ్ ఇప్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వాడకం పై ప్రతిజ్ఞ చేశారు. జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆరు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించాలని, వాటి పై అందరికి అవగాహన కలిపించాలని, ప్రతి రోజు చేయాల్సిన కార్యక్రమాలు స్లోగన్స్, మత్తు పదార్థాల నివారణ వాడకం వల్ల జరిగే అనర్థాల పై పి పి టి ద్వార విద్యార్థులకు, యువతకు కళాశాలలో, స్కూల్స్ లో తప్పని సరిగా అవగాహన కలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రూపొందించిన గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణ వేణి, డి ఎస్ పి జానయ్య,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకటరవన, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 23 (ప్రజా జ్యోతి)** బీజేపీ రాష్ట్ర జిల్లా పార్టీ పిలుపుమేరకు లక్ష మొక్కలే లక్ష్యంగామీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనత పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో 27.వ ప్రగతి కమ్యూనిటీ హాల్ యంద 10. వ డివిజన్ లో కంటెస్టెడ్ కార్పొరేటర్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నందిల్స్ యందు యందు డా!! శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిలి సందర్భంగా ముఖ్య అతిథిగా మహేశ్వర నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు అందేల శ్రీరాములు యాదవ్ రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి గారు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది ..వర్ధంతి సందర్భంగా చెట్ల మొక్కలు నాటడం జరిగింది..శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ భారత దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన నిజమైన దేశభక్తుడు.దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఒకే దేశంలో ఉండరాదని ఆర్టికల్ 370 వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో1953 జూన్ 23వ తేదీన బలిదానం కావడం జరిగింది. తెలియ చేయడం జరిగింది.శంకర్ రెడ్డి గారు మాట్లాడుతూగొప్ప జాతీయవాద నాయకుడు, సంఘ సంస్కర్త, భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ప్రతి బూతులో ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, ఆయన కలలు కన్న ఏక్ భారత్ మరియు శ్రేష్ఠ భారత్ ను స్మరించుకోవాల్సిందిగా

భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ మరియు అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలింగ్ బూతులో చెట్లను నాటాలని పిలుపునిచ్చారు.. ఇట్టి కార్యక్రమంలో. మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ,మాజీ ప్రజా ప్రతినిధులు కీసర హరినాథ్ రెడ్డి , ఏ బీమ్ రాజ్, చిల్లంపల్లి రాజశేఖర్, దేవేందర్,గోలి శ్రీనివాస్ రెడ్డి, సాధు వేణుగోపాల్ రెడ్డి, మన్యం రవీందర్ రెడ్డి, ప్రదీప్, ప్రమోద్, కార్తీక్ సాగర్, మనీష్, రాఘవేందర్ గౌడ్,చంద్రశేఖర్ రెడ్డి, ప్రభాకర్ చారి, ఆకుల రాజు.శివకుమార్ చారి, కోట్ల గోపాల్, రుద్ర వెంకటేష్, లిక్కీ కృష్ణారెడ్డి, చందు, , కృష్ణారెడ్డి, మల్లేష్ కృష్ణ భాస్కర్ సత్తయ్య.అనిల్ అరవింద్ ఉపేందర్. బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరు పేదలకు ఓ వరం

## లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును అందచేసిన బండి రమేష్



**కూకట్ పల్లి, జూన్ 23 (ప్రజా జ్యోతి) :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం అని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి చెందిన నసీం ఫర్ దోస్త్ భార్య హైదర్ షరీఫ్ కి రూ. 60,000 వేలు, మూసాపేట్ కి చెందిన సీ హెచ్. ఉమా మహేష్ తండ్రి త్రిమూర్తి కి రూ. 50,000 వేలు, ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన అయేషా నయీమ్ భార్య ఖజానాయుముద్దీన్ కి రూ. 60,000 వేలు, ఫతేనగర్ డివిజన్లోని ఈ. ఇంద్రాణి కి రూ. 60,000 వేలు, బాలానగర్ డివిజన్లోని పర్వీన్ జహాన్ భార్య కాజా నసీర్ అహ్మద్ కి రూ.30,000 వేల చెక్కులు మంజూరైనవి. టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 2,60,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్, ఆయాజ్, అస్లాం, హమీద్, రాజ్ పటేల్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే ఎంతటి వారైనా సహించేది లేదు

## ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, జూన్ 23 (ప్రజా జ్యోతి)** :శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తత్రయ కాలనీ లో రూ. 18 లక్షల అంచనా వ్యయంతో, పాపమ్మ కాలనీ లో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించనున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత



ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, జగదీష్, అశోక్, రామకృష్ణ, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ ఖాసీం సార్ ను ఆహ్వానించిన దళిత గిరిజన ఆదివాసీ జే ఎ సి

## రౌండ్ టేబుల్ సమావేశానికి ఆహ్వానం

## అంబేద్కర్ అభయహస్తం సాధనకై చలో హైదరాబాద్



**కుత్బుల్లాపూర్ జూన్ 23(ప్రజా జ్యోతి)** జూన్ 26 న హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగే చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ పై రౌండ్ టేబుల్ సమావేశము విజయవంతం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం ను ఆహ్వానించిన దళిత గిరిజన ఆదివాసీ జే ఎ సి సభ్యులు మహా ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ మాట్లాడుతు చేవెళ్ల ఎస్ సి, ఎస్ టీ డిక్లరేషన్ లో అంబేద్కర్ అభయ హస్తం తెలంగాణా లో ప్రతి ఎస్ సి ఎస్ టీ కుటుంబాలకు కుటుంబానికి 12 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని అలాగే అదే డిక్లరేషన్ లో ఎస్ టీ ఆదివాసీల కుటుంబాల అభివృధి కోసం 12 అంశాలను ప్రకటించడం జరిగింది ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడిచిన పై వాగ్దాన్ని అమలు పర్చడం లో నిర్లక్ష్యం వహిస్తూ వస్తున్నారు కావున వెంటనే చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించాలని మహా ఎమ్ ఆర్ పి ఎస్ గా డిమాండ్ చేస్తున్నామని ప్రభుత్వానికోరారు, ఈ కార్యక్రమంలో మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకురి సురేందర్ సన్ని మాదిగ, బి వై కె ఎ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందేలవెంకటేష్, మహా ఎంఆర్పిఎస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొనారు.

# పలు రోడ్డు ప్రారంభోత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 23(ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ పరిధిలో పలు కాలనీలలో సీసీ రోడ్లు లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్లు మంజూరు చేయించి కాలనీలలో పలు సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొలన్ జీవన్‌రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, మధుసూధన్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, ప్రేమకుమార్, హరిబాబు, మహిపాల్, వేమ రెడ్డి , మీసాల రాజు, మల్లేశ్వరరావు, బిక్కన్ షా, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, రామ్ చందర్ నాయక్, సంజీవరెడ్డి, శ్రావణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి దోహదపడతాయి

**పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, జూన్ 23 (ప్రజా జ్యోతి) :** కాలనీలో అభివృద్ధి చెందాలంటే సంక్షేమ సంఘాలు ఎంతో దోహదపడతాయని పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ జయశంకర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పిఏసి చైర్మన్, ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అరకపూడి గాంధీ వారిని అభినందించి, శాలువాతోసత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జయశంకర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జయశంకర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని, ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడి, ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. జయశంకర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, జయశంకర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి దోహదం... ప్రగతి రథ చక్రం

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ జూన్ 23(ప్రజా జ్యోతి)** 125 – గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుంచి బాలా నగర్ వరకు నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అభివృద్ధికి దోహదం, ప్రగతిరథ చక్రమని, పేదలు అధికంగా నివసించే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉదయం 7:00 గంటలకు, 8:30 గంటలకు తిరిగి సాయంత్రం 4:00 గంటలకు, 5:00 గంటలకు బయల్దేరి వెళ్ళే ఈ ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వాసులు, సమీప కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే ప్రయాణించారు.

ఈ కార్యక్రమంలో 2 బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సాధుల వేణు, సలహాదారులు సాజిద్, ఖాసీం, ఉపాధ్యక్షులు ఎం.డి. అతిక్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.వలి, కోశాధికారి బింగి యాదగిరి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సాయి బాబా, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, వాహిద్, గోవర్ధన్ రెడ్డి, శివా నాయక్, ఆసిఫ్, చంద్ర గౌడ్, ప్రసాద్, జునైద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి, నాయకురాలు మామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి భూకబ్జాదారులపై పీడీ యాక్ట్ పెట్టాలి



**కుత్బుల్లాపూర్ జూన్ 23(ప్రజా జ్యోతి)** ప్రజా సంఘాల డిమాండ్ జగద్గిరి గుట్ట సర్వే నెంబర్ 348/1 గాజుల రామారంసర్వే నెంబర్ 335 3%శీ%7 ప్రభుత్వ భూముల్లో భూ కబ్జాదారులు విచ్చలవిడిగా ప్రభుత్వ భూమిని ప్లాట్లుగాచేసి నిరుపేద ప్రజలకు మోసం చేసి 15లక్షలకు ఒక ప్లాటుగావిక్రయిస్తున్నారని భూకబ్జాదారులపై పీడీ యాక్ట్ పెట్టి ప్రభుత్వ భూమిని కాపాడాలని నిరుపేదలను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్య తీసుకోవాలని అఖిల భారత రాష్ట్ర దళిత సేన జాతీయ ఓబీసీ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్, అఖిలభారత దళితసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బూదాలఅమర్, బాబు , అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అభిజే జేమ్స్ రాష్ట్రీయ దళిత సేన జాతీయ ఉపాధ్యక్షులు ఏం జనార్దన్ బృందం మల్కాజిగిరి డివిజనల్ అధికారి ఆర్డీవో శ్యాం ప్రసాద్ భూ కబ్జాల నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతిపత్రం ఇచ్చారు

## రిటైర్డ్ పోలీస్ అధికారికి ఘన సత్కారం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 23 (ప్రజా జ్యోతి)** ఎల్ బి నగర్ నియోజవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నియోజవర్గం పరిధిలోని 11 డివిజన్లో ఉన్న 24 సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు, మహిళా మణులు కార్యకర్తల తో నియోజకవర్గం అధ్యక్షులు అందోజు శ్రీనివాసాచారి సభాధ్యక్షత ప్రధాన కార్యదర్శి కొండోజు వేణుగోపాలచారి, కోశాధికారి బొల్లోజు నర్సింహ్మచారి, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ శిల్పి మల్లోజు చంద్రమోహాల్లి చారి మహిళా విభాగం అధ్యక్షురాలు పర్వతం వాణి, పక్వతంబా సమావేశం .నియోజకవర్గ పరిధిలోని ఉన్న శక్తి నగర్ వాస్తవ్యులు అందోజు సత్యనారాయణ చారి గారికి ఉత్తమ పోలీస్ మెడల్ రాష్ట్రపతి ఆమెదం పొందిన సందర్భంగా జూన్ 2 తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చే అందుకున్న సందర్భంగా ఎల్ బి నగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కమిటీ తరపున ప్రత్యేకమైన అభినందనలు శుభాకాంక్షలు సన్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ హస్తినా పురం డివిజన్ అధ్యక్షులు సత్యం చారి , రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పులిగిళ్ళ శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి పెద్దకొలిమి బ్రహ్మచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగోజు రామాచారి , ఉపాధ్యక్షులు పగిడోజు వెంకటేశ్వర చారి, కోశాధికారి లెంకోజు యాదగిరి చారి,ఎల్బీనగర్ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు పర్వతం శ్రీనివాస్ చారి , రాష్ట్ర కార్యదర్శి అందోజు దయానంద్ చారి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెలకుర్తి చంద్రశేఖర్ చారి,ఎల్ బి నగర్ డివిజన్ అధ్యక్షులుఎర్రోజు మల్ల చారి, తదితరులు పాల్గొన్నారు .వివిధ డివిజనులో ఉన్న సమస్యలకు పరిష్కారా మార్గాలు , అలాగే నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు త్వరలో నియోజకవర్గం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ నిధికి సన్నాహాలు, ఉపాధి కల్పన కోసం సహాయక చర్యలు చేపట్టడం తీర్మానం చేయడం జరిగింది. తదుపరి విశ్వకర్మ యువ యాత్ర ఈరోజు ట్యాంక్ బండ్ నుండి ఎల్ బి నగర్ లోకి హాజరైన విశ్వకర్మ యువకులకు స్వాగతం పలికారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమములో



మొక్కలు నాటిన కైతాపురం జితేందర్

**శేరిలింగంపల్లి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హాఫీజ్ పేట్ డివిజన్ హుడా కేఫ్ సెంటర్ వద్ద,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో,డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్ సమక్షంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించడమైనది,అలాగే హుడా కేఫ్ రోడ్డులో అమ్మ పేరు మీద ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది, ఈ సందర్భంగా హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ... భారతీయ జన సంఘ్ (పూర్వ బీజేపీ ) పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతదేశం కోసం బలిదానమైన ఏకైక జాతీయ నాయకుడు, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం స్వదేశీయులు కాశ్మీర్ వెళ్లాలంటే పర్మిట్ తప్పనిసరి అని విధానం తీసుకువస్తే,నా దేశం వెళ్లడానికి పర్మిట్ ఎందుకని ప్రశ్నిస్తూ ఏక్ దేశమే, దో విధాన్,దో ప్రధాన్,దో నిశాన్ , నహి చలేగా నహి చలేగా అంటూ ఆర్టికల్ 370 రద్దు చేయాలని పోరాటం చేసిన మహనీయుడు,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కాశ్మీర్ 370 ఆర్టికల్ ను రద్దు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు,మాజీ కౌన్సిలర్,సీనియర్ నాయకులు రమణయ్య,బిజెపి జిల్లా మజ్దూర్ మోర్చా అధ్యక్షులు ఆళ్ల వరప్రసాద్,బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు,డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్, నాయకులు పాలెం శ్రీనివాస్,మల్లేష్ రావు, కుమార స్వామి ,బాలరాజు,రామచంద్ర యాదవ్ ఎల్లయ్య, అఖిల్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి

**- బిజెపి పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి**

**అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు**




**రాజేంద్రనగర్, జూన్ 23 (ప్రజా జ్యోతి)** శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి పేర్కొన్నారు.బిజెపి వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివాస్ సందర్భంగా సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో అత్తాపూర్ డివిజన్లో మొక్కలు నాటిన బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్.



ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి పూర్వపు జన సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రారంభమైన బీజేపీ పార్టీ ఇప్పుడు భారతదేశంలో నెంబర్ వన్ గా ఏర్పడి వరుసగా మూడోసారి కేంద్ర ప్రభుత్వం లో అధికారంలోకి వచ్చి ప్రపంచంలోనే భారతదేశానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారన్నారు. అఖండ భారతావని కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప జాతీయవాది శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని ఆయన కన్న కలలు నేడు భారత ప్రధాని నరేంద్ర మోడీ నెరవేరుస్తున్నారన్నారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొని మొక్కలు నాటడం చాలా సంతోషమని మొక్కలు నాటడం వల్లే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని రోజురోజుకు చెట్లు అంతరిస్తున్న ప్రస్తుత పరిస్థితులు మొక్కలు నాటే కార్యక్రమం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రతి ఒక్కరు శ్యాంప్రసాద్ ముఖర్జీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొమురయ్య, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయ్ కుమార్, రమేష్, జయానంద రెడ్డి, జగన్, వెంకట్ రెడ్డి, రాజు, సతీష్, భరత్, విజయ్, స్వామి, శ్రీధర్ రెడ్డి, ప్రవీణ్, జితేందర్, యాదగిరి రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, సరిత, నరేష్, అనురాధ, శీను తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో ఘనంగా ఒలింపిక్ డే రన్

**ఒలింపిక్ డే రన్ ను ప్రారంభిస్తున్న సీఈఓ మధుకర నాయక్, జంపన ప్రతాప్,సుధాకర , మర్రి లక్ష్మణ్ రెడీ ,ప్రభుకుమార్ గౌడ్ ..**







**సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్.23 ( ప్రజా జ్యోతి ):** ప్రపంచ దేశాల మధ్య ఐక్యతకు ప్రతీకగా ఒలింపిక్ డే రన్ నిలుస్తుందని సికింద్రాబాద్ కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ అన్నారు . ఒలింపిక్ డే సందర్భంగా సోమవారం ఉదయం బోయినపల్లి కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అద్వర్యం లో ప్యారడైజ్ జింఖానా గ్రౌండ్ నుంచి ప్యారడైజ్ , జనరల్ బజార్ , మహంకాళి టెంపుల్ , రాణిగంజ్ , ట్యాంక్ బండ్ , లిబర్టీ చౌరస్తా , నిజాం కాలేజీ రోడ్ల కూడలు ల మీదుగా ఎల్ బి స్టేడియం వరకు వివిధ పాటశాల విద్యార్థులు ,క్రీడాకారులు, సైక్లింగ్ క్రీడాకారులు , క్రీడా సంఘాల ప్రతినిధులు క్రీడాజ్యోతితో రన్ ఉత్సహంగా సాగింది . ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ , కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ , అంతర్జాతీయ వెటరన్ క్రీడాకారుడు , డి యస్ డి ఓ సుధాకర్ , జాతీయ మాస్టర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి , సెక్రటరీ ఆర్ ప్రభుకుమార్ గౌడ్ లు ముఖ్యఅతిథులుగా ఫల్గుణి ఒలింపిక్ జ్యోతి ని వెలిగించి రన్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ .. . క్రీడాకారుడిగా రాణించాలంటే క్రమశిక్షణ అవసరమన్నారు. క్రీడల ద్వారా ఏకాగ్రత ఏర్పడుతుందని తద్వారా బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చ న్నారు. ఏటా జూన్ 23వ తేదీన ఒలింపిక్ డే రన్ ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు , ఈ రన్ లో పాల్గున్న వివిధ పాటశాలల విద్యార్థులకు , క్రీడాకారులకు , కోచ్ లకు అభినందనలు తెలిపారు . కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు, ప్రభుకుమార్ గౌడ్ , జయరాజ్ , జగదీష్ , సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ 72 వ వర్ధంతి

**వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు**





**కూకట్ పల్లి, జూన్ 23 (ప్రజా జ్యోతి) :**భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. భారతీయ జన సాంగ్ స్థాపించడంలో శ్యాం ప్రకాష్ ముఖర్జీ ప్రముఖ పాత్ర పోషించారు. శ్యాంప్రకాశ్ ముఖర్జీ ఒకే దేశం ఒకే చట్టం ఉండాలి, బహుభార్యత్వం ఉండకూడదు అందరికి ఒకే న్యాయం ఉండాలని ఎన్నో పోరాటాలు చేశారు. వారి వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం నుండి జయంతి వరకు ప్రతిరోజు కూడా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలని బిజెపి పార్టీ ఆదేశాల మేరకు 121 పాపిరెడ్డి నగర్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాజీ అధ్యక్షులు ఏసీరెడ్డి, భూపాల్ రెడ్డి, గంగుల రాజిరెడ్డి, నరేష్, సంపత్ కుమార్, సంధ్య, కవిత, అరుణ, రజిని, రవి కుమార్ యాదవ్, లోకేష్, కామరాజు, సాయిబాబా, శ్రీశైలం, ఓంకారు, నరేష్, ఇజ్రాయిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బోర్ల పై చర్యలు తీసుకోవాలి గుండె గణేష్ ముదిరాజ్



**నీటి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్**

**శేరిలింగంపల్లి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో మక్త మహబూబ్ పేట్ లో అక్రమంగా నడుస్తున్న నీటి బోర్ల పై చర్యలు తీసుకోవాలనీ గ్రామస్తులు శేరిలింగంపల్లి ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు.మక్తా గ్రామంలో కొంతమంది పెత్త%శీ% దారులు అక్రమంగా బోర్లు వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని అమ్ముకుంటున్నారనీ,ట్యాంకర్ల ద్దార నీళ్లు అమ్మడం ద్వారా గ్రామంలోనీ ఇండ్లల్లో ఉన్న బోర్లు ఎండి పొయి నీటికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. గ్రామంలో గతంలో కొందరు అక్రమంగా వేల ఫీట్ల లోతులో బోర్లు వేసి నీటి వ్యాపారం చేయడం వల్ల, తమ ఇండ్లలో బోర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సత్యనారాయణ ఎన్ క్లేవ్ లో ఓ ఇంటీ గేటు ముందు బోరు వేసి, ఇంటీ వెనుకవైపు సంపు కట్టి దాంట్లో నీటిని నింపి అక్కడి నుండి ట్యాంకర్ల ద్వారా నీటి వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు.గ్రామం లో కూడా ఓ వ్యక్తి ఇలా చేయడం వల్ల కూడా తమ ఇండ్లలో బోర్లు ఎండి పోయి తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.అక్రమ నీటి వ్యాపారం చేయడం వలన గ్రామ ప్రజలకు నీటి కష్టాలకు గురిఅవుతున్నారు.కొత్తరా నీటి ట్యాంకరులను నిలిపివేసి వారి బోర్లను తీయించగలరనీ కోరారు.ట్యాంకర్లను నిలిపి వేసి,

తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మక్తా లో తక్షణంమే అక్రమ నీటి వ్యాపారుల పై కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు.

ఈ విషయం పై గతం లో ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోలేరని ఆగ్రహం వ్యక్త చేశారు. ఇప్పుడు కూడా చర్యలు తీసుకోకపోతే ఉన్నతాదికారుల ద్రుష్టికి తీసుకు పోయి, స్థానిక అధికారుల పై పిర్యాదు చేస్తామని అన్నారు. లేని యెడల ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

## ఉచితంగా డేటా ఇంజినీర్ కోర్సు, ప్లేస్‌మెంట్

**నిరుద్యోగ యువతకు శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ సదావకాశం**



**హైదరాబాద్, జూన్ 23 (ప్రజా జ్యోతి) :** నిరుద్యోగ యువత కోసం శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ఉచిత డేటా ఇంజనీర్ కోర్సును అందిస్తున్నట్లు శ్రీ సత్యసాయి సేవా సంస్థ సోమవారం ప్రకటించింది. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ కోర్సుకు 2022–25 మధ్య బిఎస్సీ, ఎంఎస్సీ, బీ.టెక్, ఎం.టెక్, లేదా ఎంసీఏ పూర్తిచేసిన పట్టభద్రులు అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు బేసిక్, అడ్వాన్స్‌డ్ పైథాన్, ఎస్ క్యూఎల్, బీఐ టూల్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్‌లో 90 రోజుల పాటు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. తరగతులు హైదరాబాద్‌లోని సత్యసాయి స్కిల్ సెంటర్‌లో ఆఫ్‌లైన్‌లో జరుగుతాయని, కోర్సు పూర్తయిన తర్వాత ప్లేస్‌మెంట్ సహాయం కూడా అందిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు నమోదు చేసుకోవచ్చన్నారు. ఇతర పూర్తి వివరాలకు ఫోన్ : 9052372023 లో సంప్రదించాలన్నారు.

## ఎటిఎం సెంటర్ లలో పనిచేసే ఉద్యోగి జైలు పలు

సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్.23 ( ప్రజా జ్యోతి ):ఎటిఎం లలో డబ్బులు జమ చేస్తూ అవే డబ్బులకు ఆశపడి దొంగతనానికి పాలుపడిన ఎటిఎం ఉద్యోగి జైలు పాలైన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది . డి ఐ . సర్దార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం సీతాఫల్మండి లో నివాసం ఉంటున్న వై పవన్ కుమార్ , రెండు నెలల క్రితం నుండి డైమండ్ పాయింట్ లోని సిఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తున్నడు . ఇతడు ఎటిఎంలలో డబ్బులు నోట్ల కట్టలు పెట్టడం తీయడం చేసే ఉద్యోగి, ఈ క్రమంలో వారం రోజుల క్రితం బోయినపల్లి లోని ఓ ఎటిఎం సెంటర్ డిపాజిట్ మిషన్ నుండి సుమారు మూడు లక్షల నోట్లు బ్యాగు ను దొంగతనాలకు పాలుపడ్డాడు దీంతో బ్యాంకు ఖాతా లో ముడు లక్షలు తక్కువ పడటం తో అనుమానం వచ్చిన బ్యాంకు అధికారులు డబ్బులు తక్కువ వచ్చాయని గ్రహించి విచారణ జరపాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు వారి ఫిర్యాదు మేరకు ఎటిఎంలో డబ్బులు జమ చేసే పవన్ కుమార్ తో పాటు మరో ముగ్గురిని అనుమానిస్తు రహస్యంగా విచారణ చేశారు.పోలీసుల విచారణలో నిందితుడు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ పబ్బులలో రెస్టారెంట్లలో జల్సాలు చేస్తున్న విషయం పోలీసులకు తెలియడంతో అతని విచారించగా నేరం ఒప్పుకున్నాడని డిఐ తెలిపారు.అతని వద్ద నుండి సుమారు1లక్ష67వేలు రికవరీ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు .

## జూన్ 25న సూపర్‌టెక్ ఈవి పబ్లిక్ ఇష్యూ ప్రారంభం

SUPERTECH

హైదరాబాద్, జూన్ 23 (ప్రజా జ్యోతి) :


భారతీయ ఈవి మార్కెట్ దిగ్గజం సూపర్‌టెక్ పబ్లిక్ ఇష్యూ నుండి రూ.29.90 కోట్ల వరకు సేకరించాలని యోచిస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఐపిఓ జూన్ 25న ప్రారంభమై 27న ముగుస్తుందన్నారు. కంపెనీ రూ.10 ముఖ విలువ కలిగిన 32.49 లక్షల ఈక్విటీ షేర్లను ఒక్కో షేరుకు రూ.87 నుండి రూ.92 ఇష్యూ ధర బ్యాండ్‌కు జారీ చేయాలని యోచిస్తోందని తెలిపారు. ఈ షేర్లు బిఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్‌లో జాబితా చేయబడతాయని తెలిపారు.

# ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంలో

# దళారులను నమ్మి మోసపోకండి

**ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లకై తాహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలి.**

**నిబంధనల ప్రకారం అర్హులందరికీ పరిహారం అందుతుంది....**



**ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపట్టనున్న ఛాయా చిత్రం ..**



**బోయినపల్లి లో మీడియా తో మాట్లాడుతున్న సర్వేయర్ వెంకటేష్ ..**

సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్.23 ( ప్రజా జ్యోతి ) సికింద్రాబాద్ ప్యారడైజ్ చౌరస్తా నుండి మేడ్చల్ వరకు,అదేవిధంగా జూబ్లీ బస్టాండ్ మీదుగా శామీర్ పేట వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలలో ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని తిరుమలగిరి మండల సర్వేయర్ వెంకటేష్ బోయినపల్లి లో ఏర్పాటు చేసిన సమావేశం లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..

ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలలో భాగంగా నష్టపోతున్న ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందజేస్తుందని ఈ విషయమే ప్రజలు దళారులన నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఆయన పేర్కొన్నారు. నష్టపోతున్న ఆస్తులకు పరిహారం పొందేందుకు ఎలాంటి సందేహాలు ఉన్న స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చని పూర్తి సందేహాలు నివృత్తి చేసి ప్రజలకు ప్రభుత్వ అధికారులు అండగా ఉంటారని తెలిపారు.కారిడార్ నిర్మాణంలో భాగంగా అన్ని మతస్తుల స్మశాన వాటికలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణాలు జరుగుతాయని ఆ భూములకు బదులుగా ఇతర ప్రభుత్వ భూములను రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు,పోస్ట్ ఆఫీస్,పోలీస్ స్టేషన్లు,ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు,విద్యుత్,వార్డు తదితర కార్యాలయాల నిర్మాణాలు అన్ని ఒకే వద్ద కట్టించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని ఈ విషయమై టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయినట్లు తెలిపారు.బాలంరాయి రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నుండి అండర్ పాస్ రహదారి నిర్మాణం బోయినపల్లి మూలా మలుపులో వున్నా ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద ముగుస్తుందని,అదేవిధంగా 100మీటర్ల వెడల్పుతో చౌరస్తా వద్ద 200 మీటర్లలో ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు.సర్వే నెంబర్ 270లో ప్రభుత్వ భూములని,1963 ముందు కంటోన్మెంట్ పరిధిలో ఉన్నాయని, ఆ సమయంలో ఈ భూములలో ఎవరైతే ఉన్నారో వారికి కంటోన్మెంట్ బోర్డు లీజుకి ఇచ్చిందని అలాంటివారిని సుమారు 36మందిని గుర్తించామని తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు లీజుకు ఇచ్చింది సొంత ఆస్తులుగా కాదని, వీరు భూములను లీజుకు తీసుకొని ఆ భూములలో చేపట్టిన నిర్మాణాలకు మాత్రమే నష్టపరిహారం అందుతుందని స్పష్టం చేశారు

**ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లకై తాహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలి..**

ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లకై తాహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ఈ ప్రాజెక్టు ఎలివేటెడ్ ప్రాజెక్టు పూర్తి అయ్యే లోపు ఎఫ్ఎంసి సర్టిఫికెట్లు సంబంధిత బాధితులకు అందజేయబడతాయని తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా బాధితులకు ఎవరికైనా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అవసరం ఉన్నట్లయితే వారు నేరుగా కార్యాలయంలో దరఖాస్తు చేసినట్లయితే విచారణ జరిపి వారికి సంబంధిత సర్టిఫికెట్లను అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం ఏదైనా సరే సంబంధిత వ్యక్తుల బ్యాంకుల ఖాతాల్లోనే జమ చేయబడతాయని,ఎలాంటి చెక్కులు డబ్బులు చేతికి ఇచ్చే ప్రసక్తి లేదని అది ప్రభుత్వ నిబంధన కాదని తెలిపారు. అందుకే బాధితుల వద్ద నుండి నష్టపరిహారం అందించే వారి వద్దనుండి బ్యాంకు ఖాతాల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణాలలో భాగంగా త్వరలోనే రహదారుల పక్కన గల నిర్మాణాల తొలగింపు ప్రక్రియ ప్రారంభం కానున్నాయి

# రైతులకు వరి విత్తనాల పంపిణీ

**రాక్ వెల్ ఇంటర్నేషనల్ పాఠశాల సేవా కార్యక్రమం**

**కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్**





శంకర్ పల్లి: జూన్ 23( ప్రజా జ్యోతి)
శంకర్‌పల్లి మండల పరిధిలోని గోపులారం గ్రామంలో క్షేత్రస్థాయిలో రైతులకు మద్దతుగా ఒక అభినందనీయం సేవా కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గండిపేటకు చెందిన రాక్ వెల్ ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలో వర్షాకాలం వరి సాగు కోసం అవసరమైన నాణ్యమైన వరి విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై ఈ సహాయాన్ని హర్షపూర్వకంగా స్వీకరించారు. రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థుల్లో సహానుభూతి, సామాజిక బాధ్యత పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పొడవు శ్రీనివాస్ తెలిపారు. ఈవిధంగా విద్యార్థులకు రైతుల కష్టాలు, పండించే ప్రక్రియపై అవగాహన కలిగితే భవిష్యత్తులో వారు వ్యవసాయం పట్ల గౌరవం కలిగి ఉంటారు అని ఆయన అన్నారు. రాక్ వెల్ పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, "రైతు దేశానికి వెన్నుముక, రైతులు పండించకపోతే ఆహారం ఉండదు. కేవలం విత్తనాలే కాదు, భవిష్యత్తులో మరిన్ని విధాలుగా మద్దతుగా ఉండేందుకు మేము సిద్ధంగా ఉన్నాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సమాజపట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం కలిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ తేజ, అనిల్ కుమార్, వినాయక్, గ్రామ పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులెవ్వరూ ఈ సేవా కార్యక్రమాన్ని మరువలేరని, ఇలాంటి ఉదార చర్యలు మరెన్నో జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు

# ఒక పక్క హైడ్రా పేరుతో కబ్జాలను అరికడుతామంటూనే మరో పక్క మూటలు పోగేస్తూ

## మీరాడుతున్న నాటకాలను బట్టబయలు చేస్తాం : బిఆర్ఎస్ పార్టీ నాయకులు.



**కుత్బుల్లాపూర్ జూన్ 23(ప్రజా జ్యోతి)** నిరాధార ఆరోపణలతో బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పట్ల కొందరు నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడాన్ని ఖండిస్తూ చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా ప్రకటన సమావేశానికి జగద్గిరిగుట్ట డివిజన్ ప్రాంతానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొని కాంగ్రెస్ నాయకుల మాటలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత రెండు రోజులుగా కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన చోటా, మోటా నాయకులు కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

జగద్గిరిగుట్టలో ఒక నిర్మాణానికి జనవరి 18న హైడ్రా నోటీసులు ఇస్తే, సరిగ్గా రెండు రోజుల తర్వాత జనవరి 20వ తేదీన హన్మంత్ రెడ్డి అదే నిర్మాణాన్ని ప్రారంభించారు. దీనికి సమాధానం చెప్పాలి. జగద్గిరిగుట్ట డివిజన్ కు చెందిన కొందరు లోకల్ లీడర్లు తమ నాయకుల మెప్పు కోసం అవివేకంతో మాట్లాడుతున్నారు. మా నాయకుని పై మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడండి. వెంకటేశ్వర స్వామి గుడి వద్ద లక్ష రూపాయలు తీసుకుంది నువ్వు కాదా...? మావద్ద ఎవిడెన్స్ ఉన్నాయి. త్వరలోనే బయటపెడతాం. మీలాగా అమ్ముడు పోయే లీడర్ మా ఎమ్మెల్యే కాదు. 2014లో మనందరం కలిసి పోయే కదా టిఆర్ఎస్ పార్టీలో చేరింది. ఐదేళ్లు ఏమి చేసినవో నువ్వు ఇన్చార్జిగా ఉండి తెలవదా మాకు..... మేము నోరిప్పి మాట్లాడితే నీవు నియోజకవర్గంలో తిరగలేవు.హనుమంత్ రెడ్డి అన్న అని రెస్పెక్ట్ ఇస్తున్నాం. ఆ రెస్పెక్ట్ నిలబెట్టుకో. సోషల్ మీడియాలో వైరల్ కావాలని ఇష్టం వచ్చినట్లు మా ఎమ్మెల్యే పై మాట్లాడితే ఊరుకునేదే లేదు. నువ్వు ప్రజలకు మంచి చేయాలనుకుంటే మా ఎమ్మెల్యే ప్రజా క్షేత్రం లోకి రా... తిరుగు, నీకు అనుభవం లేకపోతే మాలాంటి కార్యకర్తల వద్దకు రా నేర్పిస్తాం. ప్రజల దగ్గరకు ఎలా వెళ్లాలి, ప్రజల సంక్షేమం కోసం ఎలా పనిచేయాలి. మా నాయకులు కెపి.వివేకానంద్ ఒట్టిగనే మూడు సార్లు ఎమ్మెల్యే కాలేదు. మీలా ఆ పార్టీలోకి ఏ పార్టీలోకి చేంజ్ కాలేదు. నువ్వు ఏ పార్టీలో సక్కగా ఉన్నవ్. నీ వెంబడి ఉన్నది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలని నీవనుకుంటున్నావా...? వాళ్లు నీ జీతగాళ్లు, నీ జీతగాళ్లను నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడమను. నువ్వే కదా 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మా నాయకులు కెపి.వివేకానంద్ పార్టీలోకి ఆహ్వానించింది. ఎమ్మెల్యే మంచోడని పార్టీలోకి ఆహ్వానించినప్పుడు తెలివి లేదా....? వంద మాటలు మాట్లాడుతుర్రు, నువ్వు, ఈ కార్యకర్తలు. మీరు చేసే చిల్లర రాజకీయాలు, చిల్లర మాటలను కౌంటర్ ఇద్దామన్న ప్రతీసారి మా నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అడ్డుకుంటున్నరు. ఇక ఆగే ప్రసక్తే లేదు. మరో రెండు రోజుల్లో నేనేంటో చూపిస్తాం. 18 నెలల నుంచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కదా, చెరువులు కబ్జా అయితుంటే ఏం చేస్తుర్రు. అసలు కబ్జాలు చేసే మీకు కబ్జాలపై మాట్లాడే అర్హత లేదు. మీ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే చెరువుల కబ్జాలకు పాల్పడుతూ కబ్జాల కాలనీకి సోనియమ్మ పేరుపెట్టడం అనేది చూస్తుంటే దొంగే, దొంగ దొంగ అన్నట్టుగా ఉంది.

మీ నాయకులు పెద్ద వకీల్ చదువుకున్నడు కదా...? ప్రోటోకాల్ తెలియదా...? రెండు వేల ఓట్లు ఉన్న ఒక వార్డులో తన భార్యను గెలిపించుకోలేని అసమర్థ నాయకుడు మీ నాయకుడు.

నువ్వో డివిజన్ నాయకుడివి, ఆయనో నియోజకవర్గ నాయకుడు.ఈ పత్రిక ప్రకటన సమావేశంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణు యాదవ్, బిఎస్ఆర్ నాని, అజమ్, త్రివేణి, మనోజ్, ఖయ్యుం, సంతోష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి వేయాలి

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

## మారుతి నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన

## శాంతినగర్ కాలనీలో డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర








**రాజేంద్రనగర్, జూన్ 23 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్త గా వేరుచేసి చెత్త బండ్లలో వేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మూడవ డివిజన్ మారుతి నగర్ కాలనీలో తడి చెత్త పొడి చెత్త హానికర చెత్త పై అవగాహన కల్పించి, 15వ డివిజన్ శాంతినగర్ కాలనీ, 20 డివిజన్ కాళీ మందిర్ జంక్షన్లో కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ చేసే ప్రక్రియను, టాయిలెట్స్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి సలహాలు సూచనలు చేసిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ రవి, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ జూనియర్ జడ్జిగా విజయ్ కుమార్ ఉపాధ్యాయ్

## ఘనంగా స్వాగతం పలికిన బార్ అసోసియేషన్ సభ్యులు



**చేవెళ్ల జూన్ 23 (ప్రజా జ్యోతి):-** చేవెళ్ల జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తిగా విజయ్ కుమార్ ఉపాధ్యాయ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక కోర్టు ఆవరణంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ నర్సింలు, ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెండింగ్లో ఉన్న కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ...గత కొంత కాలంగా జూనియర్ జడ్జి లేకపోవడం వలన చాలా కేసులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో నూతన బాధ్యతలు చేపట్టిన, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి విజయ్ కుమార్ ఉపాధ్యాయ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసుల, సత్వర పరిష్కారం కోసం న్యాయవాదులు సహకరించాలని, కేసుల సత్వర పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, ఏజీపీ, లేడీ రీ ప్రెజెంటర్ గీత వనజాక్షి, ట్రెసరర్ రవీందర్ రెడ్డి, లైబ్రేరియన్ మల్లేష్, ఎక్జిక్యూటివ్ మెంబెర్స్ తలారి ప్రకాశం, శివరాజ్ గౌడ్, సీహెచ్ రవీందర్, ప్రదీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సౌకర్యార్థం ఆర్టిసి బస్సు సౌకర్యం




**కుత్బుల్లాపూర్ జూన్ 23 (ప్రజా జ్యోతి )** అభివృద్ధికి దోహదం ప్రగతి రథ చక్రం అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం 125 - గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుంచి బాలా నగర్ వరకు నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి దోహదం, ప్రగతిరథ చక్రం అని అన్నారు, పేదలు అధికంగా నివసించే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉదయం 7:00 గంటలకు, 8:30 గంటలకు తిరిగి సాయంత్రం 4:00 గంటలకు, 5:00 గంటలకు బయల్దేరి వెళ్ళే ఈ ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వాసులు, సమీప కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే ప్రయాణించారు.

ఈ కార్యక్రమంలో 2 బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సాధుల వేణు, సలహాదారులు సాజిద్, ఖాసీం, ఉపాధ్యక్షులు ఎం.డి. అతిక్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.వలి, కోశాధికారి బింగి యాదగిరి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సాయి బాబా, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, వాహిద్, గోవర్ధన్ రెడ్డి, శివా నాయక్, ఆసిఫ్, చంద్ర గౌడ్, ప్రసాద్, జునైద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి, నాయకురాలు మామి తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ

**బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలార్దేవుపల్లి డివిషన్‌లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన తోకల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు**





**రాజేంద్రనగర్, జూన్ 23 (ప్రజా జ్యోతి)** దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ,మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బిజెపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్ లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ, మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుడు ఏక్ దేశ్ మే దో విదాన్,దో ప్రధాన్,దో నిషాన్ నహి చలేంగే అని నినదించిన పోరాట వీరుడు దేశభక్తుడు ప్రసాద్ ముఖర్జీ అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో వారి వారి బూత్ సభ్యులతో కలిసి తప్పకుండా మొక్కలు నాటాలని తెలియజేశారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ వారి ఆశయ సాధనకు సిద్ధాంతాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ముందుకు తీసుకెళు తున్న ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం అభివృద్ధిలో ఎంతో ముందుకు దూసుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవుపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు పాండు యాదవ్, నాయకులు సంతోష్ గౌడ్, రావుల భాస్కర్, రమణ గుప్తా, మురళీధర్ రెడ్డి, నరసింహా, మధుసూదన్ రెడ్డి, గోపాల్ నాయక్, రాజు స్వామి, బల్లు, శ్రీకాంత్ రెడ్డి, ప్రభుదాస్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ "ఫీజుల దందా"

**విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి**

**అనుమతులు లేని పాఠశాలలను సీజ్ చేయాలి**

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**



**చేవెళ్ల జూన్ 23(ప్రజా జ్యోతి):** ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దందా అరికట్టాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం ప్రవేట్ పాఠశాలల్లో ఫీజుల దందా అరికట్టాలని అనుమతులు లేని పాఠశాలలను సీజ్ చేయాలని చేవెళ్ల మండల విద్యా వనరుల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. 2009 విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకి 25 శాతం ప్రవేట్ పాఠశాలల్లో అవకాశం కల్పించాలన్నారు. కొన్ని విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి, దాని పవిత్రతను కలుషితం చేస్తున్నారని విమర్శించారు. అనుమతులు లేని పాఠశాలలను సీజ్ చేయాలన్నారు. అనేక ప్రయివేట్ స్కూల్స్ విద్యను లాభసాటి సాధనంగా మార్చి, విద్యార్థుల భవిష్యత్తు తో ఆటల ఆడుతున్నారు. ఇలాంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యాపారీకరణ, అధిక ఫీజుల వసూళ్లపై దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. ట్యూషన్ ఫీజు, రవాణా ఫీజు, యూనిఫాం, పుస్తకాలు, స్పోర్ట్స్, ఈవెంట్లు లాంటి పేర్లతో అధిక ఛార్జీలు వసూళ్లు చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు సమీర్ ,చందు, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ నాయకులు చరణ్ గౌడ్, చిరంజీవి, శివ, దుర్గ ప్రసాద్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## బండ వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు

**మన్నర్రి గ్రామ పేరు చరిత్రలో నిలిచిపోవాలనే ఉదేశ్యం తో తై భజార్ వేలం పాటలో పాల్గొనడం జరిగింది**

**కిసాన్ సేల్ మండల అధ్యక్షులు బండవెంకట్ రెడ్డి**



**షాబాద్ జూన్ 23(ప్రజా జ్యోతి)**పోటా పోటీగా 5 గురి మధ్య జరిగిన వేలం పాటలో బండ వెంకట్ రెడ్డి అదృష్టం వరించిందిసర్దార్ నగర్ తై బజార్ 2,21,000 కి బండ వెంకట్ రెడ్డి దక్కించుకున్నాడు తై బజార్ ను సొంతం చేసుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బండ వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా బండ వెంకటరెడ్డి మాట్లాడుతూ సర్దార్ నగర్ తై బజార్ వేలంపాటల్లో పాల్గొని సొంతం చేసుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. నియమ నిబంధనలకు కట్టుబడి తై బజార్ కొనసాగే విధంగా చూస్తానని అన్నారు..

## జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉంటా

**జర్నలిజం విలువలు పెంపొందించేందుకు కృషి చేద్దాం**

**ప్రింట్ మీడియా నూతన అధ్యక్షుడు క్యాతం రవి**



**శామీర్ పేట్, జూన్ 23(ప్రజాజ్యోతి)** జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉంటానని ఉమ్మడి శామీర్ పేట్ మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు క్యాతం రవి అన్నారు. సోమవారం తూంకుంట మున్సిపాలిటీలోని మొగుళ్ళ వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఇంచార్జి అధ్యక్షుడు దేశం కృష్ణ గౌడ్, ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఉమ్మడి శామీర్ పేట్ మండల ప్రింట్ మీడియా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన క్యాతం రవి మాట్లాడుతూ,పాత్రికేయ వ్యవస్థ ఎంతో ఉత్కృష్టమనదని ఇటువంటి వృత్తిలో సేవలందిస్తున్న పాత్రికేయులకు అన్నివిధాలుగా తమ సహాయ, సహకారాలను అందిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా ముందుకు సాగుదామని, నేడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జర్నలిస్టులుగా మన వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు.ఈ కమిటీ లో ఉపాధ్యక్షులుగా పవన్ కుమార్, శేఖర్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల ప్రభాకర్ యాదవ్, సంయుక్త కార్యదర్శిగా బందెల ప్రభాకర్, కోశాధికారిగా గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు గా బూడిద రవీందర్ గౌడ్, విశ్వనాథం, మధుసూదన్ రెడ్డి, కందుల శ్రావణ్ కుమార్, ఎర్ర శ్రీహరి, ముఖ్య సలహా దారులుగా దేశం కృష్ణగౌడ్, వి.నర్సింహారావు, బండి శ్రీరాములు, ఎస్.వెంకట్ రెడ్డి, బి.శ్రీకాంత్, ఆర్.భూపాల్ లను ఎన్నుకున్నారు.



## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగి రవి**

**మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో గగన్ పహాడ్ లో మొక్కలు నాటిన బిజెపి నాయకులు**





**రాజేంద్రనగర్, జూన్ 23 (ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి బిజెపి ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగి రవి పిలుపునిచ్చారు.భారతీయ జనతా జన సంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ లో మొక్కలు నాటిన బిజెపి నాయకులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అఖండ భారతావని కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప జాతీయవాది శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. ఆయన కన్న కలలను నేడు ప్రధాని నరేంద్ర మోడీ నెరవేరుస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం ప్రపంచంలోనే గొప్ప దేశంగా కీర్తి గడిచిందన్నారు. ప్రతినిత్యం పేద ప్రజల కొరకు ప్రధాని నరేంద్ర మోడీ పాటుపడుతున్నారని, వారి కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి నేరుగా పేదలకు అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, బాబూజీ, నరేష్, దిలీప్ కుమార్, వెంకటరమణ గుప్తా, నర్సిరెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ గౌడ్, శేఖర్ గుప్తా, హెూమ్ సింగ్, రామారావు, కిరణ్ గుప్తా, రాంప్రసాద్ గౌడ్, శ్రవణ్ గుప్తా, హరీష్ గుప్తా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవుట్‌డోర్ మీడియాకు మద్దతు కోరుతూ

# ఎంఎల్‌సి మల్లన్నతో టోమో



**సోమాజిగూడ, జూన్ 23(ప్రజాజ్యోతి) :** తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (టోమో) సభ్యులు ఎంఎల్ సి మల్లన్న గ కలిసి తాము ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లను మరియు తెలంగాణ రాష్ట్రంలో ఓఓహెచ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా సహాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వం , ప్రభుత్వ పథకానికి మద్దతు ఇస్తూ, సామాన్యుల చెంతకు అవి చేరుకోవడానికి టోమో సంవత్సరంలో 365 రోజులు 24/7 కనీస ఖర్చుతో మద్దతు అందిస్తుంది.

"టోమో అసోసియేషన్ సభ్యులను కలవడం , వారితో అభిప్రాయాలను పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో బహిరంగ మీడియా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై టోమోతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నాను" అని ఎంఎల్ సి శ్రీ మల్లన్న అన్నారు.

టోమో జనరల్ సెక్రటరీ, శ్రీ రమేష్ మాట్లాడుతూ సార్వత్రిక కొవిడ్ 19 లాక్‌డౌన్ ప్రారంభంలో, మునుపటి బిఆర్ఎస్ ప్రభుత్వం వారికి మాత్రమే బాగా తెలిసిన కారణాల వల్ల మరియు 2 – 3 ప్రకటనల ఏజెన్సీలకు ఆయాచితంగా అనుకూలంగా ఉండటానికి జిహెచ్ఎంసి పరిమితుల్లో మాత్రమే వర్తించే జి ఓ ఎం ఎస్ నం.68ని 23-04-2020 తేదీ న విడుదల చేసింది . పైన పేర్కొన్న జి ఓ ఇప్పటికే ఉన్న యూనిపోల్స్ మరియు హోర్డింగ్‌ల కోసం 15 అడుగుల గరిష్ట ఎత్తు నిబంధన విధించటంతో పాటుగా అనేక కొత్త మరియు అమలు చేయలేని పరిమితులను గతంలో అనుమతించబడిన 80 అడుగుల ఎత్తుతో పాటు అనేక ఇతర అమలు చేయలేని పరిమితులను హోర్డింగ్స్ కు విధించారు.

జి ఓ.నిబంధనలు మరియు షరతులను అమలులోకి వచ్చిన తర్వాత, జిహెచ్ఎంసి పరిమితులలోని అన్ని హోర్డింగ్‌లు మరియు యూనిపోల్స్ అక్కడ తొలగించబడ్డాయి, దీని ద్వారా 50,000 కుటుంబాలకు పైగా జీవనోపాధి మరియు ఉద్యోగాలను (ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా) లాక్కోవడం జరిగింది, అంతేకాకుండా వందలాది ఏజెన్సీల కు ఆర్థిక నష్టాలు కలిగించింది. దీనితో అవి దివాలా తీయడం జరిగింది, అంతేకాకుండా జిహెచ్ఎంసి కి ప్రకటనల రుసుములో కోట్లాది రూపాయల నష్టాన్ని కూడా కలిగించింది.

బహిరంగ ప్రకటనల ఏజెన్సీలు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌లో భాగం. "తెలుగు మహా సభలు" ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవనీయ భారత రాష్ట్రపతి శ్రీ రామ్‌నాథ్ కోవింద్ మీడియాను ఉద్దేశించి ప్రసంగించారు. తనను స్వాగతిస్తూ హోర్డింగ్ ఏజెన్సీలు ఏర్పాటు చేసిన హోర్డింగ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హైటెక్స్‌లో జరిగిన మరో అంతర్జాతీయ కార్యక్రమం జి ఈ ఎస్ 2017కు ముఖ్య అతిథి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అధ్యక్షుడి గౌరవ సలహాదారు శ్రీమతి ఇవాంకా ట్రంప్ ను స్వాగతిస్తూ హోర్డింగ్ ఏజెన్సీలు నగరం అంతటా స్వాగత హోర్డింగ్‌లను ప్రదర్శించాయి, దీనిని తెలంగాణ ప్రభుత్వం మరియు గ్లోబల్ మీడియా కూడా ప్రశంసించింది.సర్, దయచేసి మమ్మల్ని వ్యాపారం చేయడానికి అనుమతించమని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము,

నిర్మాణం మరియు ప్రజల భద్రతకు మేము ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తాము. ప్రభుత్వం కొత్త విధానాన్ని రూపొందించి, మమ్మల్ని వ్యాపారం చేయడానికి అనుమతిస్తే ప్రభుత్వానికి 200-225 కోట్లకు పైగా ఆదాయం వస్తుంది . జిహెచ్ఎంసి మరియు ఎంఏ యుడి శాఖల పరిధిలోని జోనల్ కమిషనర్ స్థాయిలో అనుమతులు ఉండాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము..." అని అన్నారు.

జనరల్ సెక్రటరీ కె. రమేష్, జాయింట్ సెక్రటరీ ఎస్.మధు, ట్రెజరర్ డి. విష్ణు వర్ధన్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కె. మహేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు టి. రాజు, మెంబర్ సనత్ మరియు ఇతర సభ్యులు ఎంఎల్ సి ని కలిసిన వారిలో ఉన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలి

### మండలంలో గ్రామాల్లో ముఖర్జీ బలిదాన్ దివస్ వేడుకలు



**యాచారం, జూన్ 23 (ప్రజాజ్యోతి):** డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ ను పురస్కరించుకొని మండలం బిజెపి అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో బిజెపి నాయకులు కార్యకర్తలు మొక్కలు నాటారు. మండల కేంద్రంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మద్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడారు. దేశానికి మొత్తం ఒకటే రాజ్యాంగం, ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తో పోరాటం చేసి తనకు తనుగా బలి దానం చేసుకున్నాడనీ గుర్తు చేశారు. బిజెపి ప్రజాదరణ పొంది మూడు పర్యాయాలు ప్రభుత్వం ఏర్పాటు చేయడం శ్యాం ప్రసాద్ ముఖర్జీ పుణ్యమే అన్నారు ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు పని చేయాలనీ అన్నారు. మొక్కలు నాటిన ప్రతి గ్రామ నాయకులకు, కార్యకర్తలకు మండల అధ్యక్షులు ధన్యవాదములు తెలియచేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, మాజి సర్పంచ్ ఓబీసీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆంబోజి జగదీశ్ యాదవ్, బిజెపి మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే బీరప్ప, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నీలం రమేష్,బిజెపి సీనియర్ నాయకులు నారిమల్లా రమేష్, నందివనపర్తి మాజీ వార్డ్ మెంబెర్ కొండాపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి

### న్యాయం చేయాలని మొర పెట్టుకున్న ఓడీఎఫ్ ఉద్యోగులు

### ప్రజావాణిలో ఆర్డీవో చంద్రకళకు వినతి పత్రం అందజేత



**చేవెళ్ల, జూన్ 23:(ప్రజా జ్యోతి):** తమ ప్లాట్లకు వెళ్లే రోడ్డు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఓడీఫ్ (ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ) ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్లాట్లకు వెళ్లేందుకు దారి చూపించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో చేవెళ్ల ఆర్డీవో చంద్రకళకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉద్యోగులంతా కలిసి 1990 లో శంకర్ పల్లి పరిధి సింగాపురంలోని సర్వే నెం. 51 లో శంకర్ పల్లి%-% ఓడీఎఫ్ రోడ్డుకు రెండో బిట్ అయిన 3 ఎకరాల 8.5 గుంటల భూమిని కె. మాణిక్యమ్మ వద్ద కొనుగోలు చేశామని చెప్పారు. 1992 లో గ్రామ పంచాయతీ అనుమతితో బాలాజీ ఓడీఎఫ్ కాలనీ పేరుతో 58 ప్లాట్లుగా లే-అవుట్ చేశామని, దీనికి 1983లోనే జీపీ అనుమతి పొందిన 52 సర్వే నెంబర్(8.39 ఎకరాలు) నుంచి 30 ఫీట్ల రోడ్డు ఉందని తెలిపారు. దాదాపు 35 ఏండ్లుగా ఎలాంటి సమస్య రాలేదని, గత ప్రభుత్వంలో ఈ రెండు సర్వే నెంబర్లలోని ప్లాట్లకు ఎల్ ఆర్ఎస్ కూడా చేయించుకున్నామని వెల్లడించారు. కానీ, ఇటీవల తమ ప్లాట్ల పక్కన వెంచర్ చేసిన 'సిల్ప లాచగారి గ్రాండూర్' రియల్ ఎస్టేట్ సంస్థ రోడ్డును కబ్జా చేసి ప్రహరీ నిర్మించిందని ఆరోపించారు. ప్రస్తుతం తమలో చాలా మంది రిటైర్డ్ అయ్యారని, ఇల్లు కట్టుకుందామంటే దారి లేకుండా పోయిందని వాపోయారు. పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినా సమస్య తీరలేదని, ప్రభుత్వం చొరవ తీసుకొని న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఆర్డీవో వెంటనే ఫీల్డ్ విజిట్ చేసి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓడీఎఫ్ కాలనీ ప్రెసిడెంట్ ఎంఈవీ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, సెక్రటరీ అర్జున్, జాయింట్ సెక్రటరీ సురేష్, ట్రెజరర్ ప్రతాప్ రాజు పాల్గొన్నారు.

# అమ్మకు ప్రేమతో.. మొక్కలు నాటండి

### బిజెపి మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్





**చేవెళ్ల జూన్ 23(ప్రజా జ్యోతి):** అమ్మకు ప్రేమతో ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ అన్నారు. సోమవారం తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మండలం ఎన్కేపల్లి గ్రామ అధ్యక్షుడు తాటికొండ కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ పాల్గొని మొక్కలు నాటారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ ప్రధాని మోడీ పిలుపులో భాగంగా అమ్మకు ప్రేమతో ఒక మొక్క నాటాలని సూచించారు. ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధాన కార్యదర్శి బేగరి రాజు, ఎరుకల శ్రీనివాస్, వెంకటేశం, మున్నూరు శివకుమార్ పాల్గొన్నారు.

## వ్యాయామ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



యాచారం, జూన్ 23 (ప్రజాజ్యోతి): వ్యాయామ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని న్యాయమ టీచర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాబేర్ అన్నారు. నూతన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరిని, కమిషనర్ నికోలస్ ను టిపిసిసి అధికార ప్రతినిధి, ఉపాధ్యాయ నేత గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పీడీ, పిఈటిల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. అనంతరం వ్యాయామ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి అందజేశారు. ప్రమోషన్లు పొందని పీఈటీలకు పీడీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, విద్య అర్హత లేక పీఈటీలుగా ఉన్న వారికి నష్టం లేకుండా ఇన్ సర్వీస్ లో బీపీఈడి చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. నిరుద్యోగులకోసం త్వరలో ప్రత్యేక డీఎస్సీ ద్వారా ప్రాథమిక పాఠశాలల్లో పీఈటీలను లను నియమించాలని కోరారు. స్పోర్ట్స్ కోటను 5 శాతానికి పెంచాలని, క్రీడలకు అధిక బడ్జెట్ వెచ్చించి అభివృద్ధి చేయడంతో పాటు ఇతర అన్ని సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. స్పందించిన మంత్రి, కమిషనర్.. సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పిడి పీఈటీల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్, సలహాదారులు రాజశేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు రామ చంద్రుడు తదితరులు ఉన్నారు.

## చేపలు పట్టాలంటే యాబై శాతం వాటా ఇవ్వాలంటూ డిమాండ్

### నీలాద్రి నగర్ ఫేస్ టు ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి పై మత్స్యకార సంఘం ఆరోపణలు



అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 23 (ప్రజా జ్యోతి) తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ దిలావర్ ఖాన్ చెరువులో చేపలు పట్టేందుకు తమకు ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు ఉన్న అందులో 50 శాతం వాటా తమకు ఇవ్వాలంటూ నీలాద్రి నగర్ ఫేస్ టుకాలనీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారని ఇంజాపూర్ మత్స్యకార సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజాపూర్ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో ముదిరాజులు దిల్వర్ ఖాన్ చెరువులో గత కొన్ని సంవత్సరాల నుండి చేపలు పట్టడం జరుగుతుందని మత్స్యకార సంఘం లో 28 మంది సభ్యులు ఉండగా ఎవరో ఒక సభ్యుడు వేలంపాటలో చెరువును కైవసం చేసుకుని చేపలు పట్టే హక్కును పొందుతారన్నారు.ఈ క్రమంలో చెరువుకు ఆనుకొని ఉన్న నీలాద్రి నగర్ పేస్ టు కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి మత్స్యకారులకు ఫోన్ చేసి చేపలు పట్టడానికితమ కాలనీ నుండి వెళ్తున్నారు కాబట్టి కాలనీ డెవలప్మెంట్ కోసం చెరువులో 50% వాటా తమకు ఇవ్వాలంటూ డిమాండ్ చేయగా తాము కాలనీ ఏర్పడక ముందు నుండే ఈ మార్గంలో చెరువు వద్దకు రాకపోకలు కొనసాగిస్తున్నామని వారు తిరస్కరించారు.మరుసటి రోజు చేపలు పట్టడానికి వెళ్ళిన మత్స్యకారులను వెంకట్ రెడ్డి చేపలు పట్టకుండా అడ్డుకున్నారన్నారు.దీంతో మత్స్యకారులు స్థానిక పోలీసులను ఆశ్రయించడంతో పోలీసులు చెరువులో చేపలుపట్టే వారిని అడ్డుకోవడం సరికాదనిఏదైనా ఉంటే పోలీస్ స్టేషన్కు వచ్చి మాట్లాడాలని వెంకట్ రెడ్డికి పోలీసులు చెప్పినట్లు మత్స్యకార సంఘం సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం గౌరవ అధ్యక్షులు వై. రాందాస్,అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్ ముదిరాజ్,టి శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎన్. రాజ్ కుమార్,వై గిరి,యాదగిరి, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అవుట్‌డోర్ మీడియాకు మద్దతు ఇవ్వండి

### ఎంఎల్ సి మల్లన్నతో కీలక అంశాలను చర్చించిన టోమో



హైదరాబాద్, జూన్ 23 (ప్రజా జ్యోతి) : తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్(టోమో) సభ్యులు ఈరోజు ఎంఎల్ సి మల్లన్నను కలిసారు. ఈ సందర్భంగా టోమో ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లను, తెలంగాణ రాష్ట్రంలో ఓఓహెచ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా సహాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రభుత్వం, ప్రభుత్వ పథకానికి మద్దతు ఇస్తూ, సామాన్యుల చెంతకు అవి చేరుకోవడానికి టోమో సంవత్సరంలో 365 రోజులు 24/7 కనీస ఖర్చుతో మద్దతు అందిస్తుంది. టోమో అసోసియేషన్ సభ్యులను కలవడం, వారితో అభిప్రాయాలను పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో బహిరంగ మీడియా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై టోమోతో కలిసి పనిచేయడానికి ఎదురు చూస్తున్నానని ఎంఎల్సీ మల్లన్న అన్నారు. టోమో జనరల్ సెక్రటరీ రమేష్ మాట్లాడుతూ సార్వత్రిక కొవిడ్ 19 లాక్‌డౌన్ ప్రారంభంలో మునుపటి బిఆర్ఎస్ ప్రభుత్వం వారికి మాత్రమే బాగా తెలిసిన కారణాల వల్ల మరియు 2-3 ప్రకటనల ఏజెన్సీలకు ఆయాచితంగా అనుకూలంగా ఉండటానికి జిహెచ్ఎంసి పరిమితుల్లో మాత్రమే వర్తించే జీవో ఎంఎస్ నెం.68ని 23-04-2020 తేదీన విడుదల చేసింది. పైన పేర్కొన్న జీవో ఇప్పటికే ఉన్న యూనిపోల్స్, హోర్డింగ్‌ల కోసం 15 అడుగుల గరిష్ట ఎత్తు నిబంధన విధించటంతో పాటుగా అనేక కొత్త, అమలు చేయలేని పరిమితులను గతంలో అనుమతించబడిన 80 అడుగుల ఎత్తుతో పాటు అనేక ఇతర అమలు చేయలేని పరిమితులను హోర్డింగ్స్ కు విధించారు. జీవో నిబంధనలు, షరతులను అమలులోకి వచ్చిన తర్వాత, జిహెచ్ఎంసి పరిమితులలోని అన్ని హోర్డింగ్‌లు, యూనిపోల్స్ అక్కడ తొలగించబడ్డాయి. దీని ద్వారా 50,000 పైగా కుటుంబాల జీవనోపాధి మరియు ఉద్యోగాలను(ప్రత్యక్షంగా, పరోక్షంగా) లాక్కోవడం జరిగింది. అంతేకాకుండా వందలాది ఏజెన్సీల కు ఆర్థిక నష్టాలు కలిగించింది. దీనితో అవి దివాలా తీయడం జరిగింది, అంతేకాకుండా జిహెచ్ఎంసికి ప్రకటనల రుసుములో కోట్లాది రూపాయల నష్టాన్ని కూడా కలిగించింది. బహిరంగ ప్రకటనల ఏజెన్సీలు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌లో భాగం. 'తెలుగు మహా సభలు' ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ మీడియాను ఉద్దేశించి ప్రసంగించారు. తనను స్వాగతిస్తూ హోర్డింగ్ ఏజెన్సీలు ఏర్పాటు చేసిన హోర్డింగ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హైటెక్స్‌లో జరిగిన మరో అంతర్జాతీయ కార్యక్రమం జీఈఎస్ 2017కు ముఖ్య అతిథి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అధ్యక్షుడి గౌరవ సలహాదారు ఇవాంకా ట్రంప్ ను స్వాగతిస్తూ హోర్డింగ్ ఏజెన్సీలు నగరం అంతటా స్వాగత హోర్డింగ్‌లను ప్రదర్శించాయి. దీనిని తెలంగాణ ప్రభుత్వం, గ్లోబల్ మీడియా కూడా ప్రశంసించింది. తమను వ్యాపారం చేయడానికి అనుమతించమని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. నిర్మాణం, ప్రజల భద్రతకు మేము ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తాము. ప్రభుత్వం కొత్త విధానాన్ని రూపొందించి తమను వ్యాపారం చేయడానికి అనుమతిస్తే ప్రభుత్వానికి 200-225 కోట్లకు పైగా ఆదాయం వస్తుంది.

జిహెచ్ఎంసి, ఎంఎ, యుడి శాఖల పరిధిలోని జోనల్ కమిషనర్ స్థాయిలో అనుమతులు ఉండాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నామని అన్నారు. జనరల్ సెక్రటరీ

కె.రమేష్, జాయింట్ సెక్రటరీ ఎస్.మధు, ట్రెజరర్ డి.విష్ణు వర్ధన్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కె.మహేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు టి.రాజు, మెంబర్ సనత్, ఇతర సభ్యులు ఎంఎల్సీని కలిసిన వారిలో ఉన్నారు.

# వ్యాపార సముదాయాలలో ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవు

### నార్సింగి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం

### గండిపేట లో ప్లాస్టిక్, ట్రేడ్ లైన్స్ ల గురించి షాపులలో మున్సిపల్ అధికారులు తనిఖీలు

### 150 కేజీల ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు స్వాధీనం

### ప్లాస్టిక్ వాడుతూ, ట్రేడ్ లైసెన్స్ లేని 15 షాపులకు 20,000 జరిమానా విధింపు

### మున్సిపల్ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించేయడంతో షాపు సీజ్





రాజేంద్రనగర్, జూన్ 23 (ప్రజా జ్యోతి )వ్యాపార సముదాయాలలో ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవని నార్సింగి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం పర్యావరణ పరిరక్షణ భాగంలో రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాలతో మున్సిపాలిటీ పరిధిలోని గండిపేటలో ప్లాస్టిక్ ట్రేడ్ లైసెన్స్ ల గురించి వ్యాపార సముదాయాలు తనిఖీలు నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది.

అనుమతి లేకుండా ప్లాస్టిక్ విక్రయిస్తున్నారని తనిఖీలు నిర్వహించి 150 కేజీల ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు స్వాధీనం. ట్రేడ్ లైసెన్స్ లేని వారికి ప్లాస్టిక్ వాడుతున్న 15 షాపు నిర్వాహకులకు 20,000 జరిమానా విధించిన నార్సింగి మున్సిపల్ సిబ్బంది, తనిఖీలు నిర్వహిస్తుండగా మున్సిపల్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడంతో ఓ షాపును సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని దానిని దృష్టిలో ఉంచుకొని వ్యాపార సముదాయాల నిర్వాహకులు ప్లాస్టిక్కు వాడకూడదన్నారు ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ విక్రయాలు చేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాల నిర్వాహకులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా వ్యాపారం చేస్తే వారిపై మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. తనిఖీలకు వచ్చిన మున్సిపల్ సిబ్బందికి వ్యాపార సముదాయాల నిర్వాహకులు సహకరించాలన్నారు. నార్సింగి మున్సిపాలిటీ ప్లాస్టిక్ గ్రహిత మున్సిపాలిటీగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, వార్డు ఆఫీసర్లు అనంతయ్య, గణేష్, సూపర్వైజర్లు హైమత్,రాహుల్, వార్డు జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతిని కాపాడితేనే మానవ మనుగడ

## చేవెళ్ల నియోజకవర్గంలో 25 వేల మొక్కలు నాటడమే లక్ష్యం

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు





**చేవెళ్ల జూన్ 23(ప్రజా జ్యోతి):** ప్రకృతిని కాపాడితేనే మానవ మనుగడ సాధ్యమని బిజెపి నేత చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో కెవిఆర్ గ్రౌండ్లో జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అలాగే శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ.. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ నడిపించిన బాటలో బీజేపీ పయనిస్తుందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమ్మ పేరు మీద మొక్క నాటాలనే పిలుపులో భాగంగా చేవెళ్ల నియోజకవర్గంలో 25 వేల మొక్కలు నాటడమే లక్ష్యమన్నారు. దేశంలో అడవులు తగ్గిపోతున్నాయని మానవ మనుగడ కోసం మొక్కలు నాటే కార్యక్రమం నిరంతరంగా కొనసాగించాలన్నారు. ప్రతి బూత్ లో భూత్ అధ్యక్షులు 50 మొక్కలు నాటాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని విచ్చినం చేసిందన్నారు. దేశాన్ని కులాలుగా మతానికి విభజించి అభివృద్ధిని మరిచిందన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో రెండు రాజ్యాంగాలు ఉండేవని ప్రధానమంత్రి మోడీ వచ్చాక ఆర్టికల్ 317 రద్దుచేసి ఒకే రాజ్యాంగాన్ని అమలు చేశారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే దేశ ఆర్థిక వ్యవస్థను మూడో స్థానానికి తీసుకువచ్చారని ప్రతి ఒక్కరికి ఉండడానికి ఇల్లు చేసుకోవడానికి పని ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని పాలించడం చేతకాకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని నడిపి అధికారం బిజెపి పార్టీకి ప్రజలే ఇస్తారన్నారు. మోడీ పర్యావరణం పై ప్రత్యేక దృష్టి పెట్టారని అందులో భాగంగానే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.



అమ్మకు ప్రేమతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, కుంచం శ్రీనివాస్ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, అభిషేక్ రెడ్డి, చేగూరి ప్రవీణ్ రెడ్డి, అశోక్, ప్రకాష్, బండారి శేఖర్ రెడ్డి, జై సింహా రెడ్డి, బాల్ రెడ్డి, శ్రీకాంత్, కరుణాకర్, వెంకటేష్, బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

**బిజెపిలో చేరిన నాయకులు**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సేవలు నచ్చి చెరువుల గ్రామానికి చెందిన పలుగుట్ట బాలయ్య, చరణ్ మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆధారంగా ఆహ్వానించారు.

# చిలుకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నియామక పత్రాలను అందజేసిన పామేన భీమ్ భరత్



**మొయినాబాద్ జూన్ 23( ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, లబ్ధిదారులకు నియామక పత్రాలు ఇచ్చి ప్రారంభించిన, చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ మరియు మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య మండల ఉఅధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ కేబుల్ రాజు, ఎంపీటీసీ గణేశ్, విఠల్ యాదవ్ , ఫిషర్ మెన్ అధ్యక్షులు బిక్షపతి, గన్నెపాగ నర్సింగ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి , బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి , చిలుకూరు గ్రామ మాజీ సర్పంచ్ బద్రప్పా, మాజీ సర్పంచ్ స్వరూప ఆంద్రూ , రాజు కనగళ్ళ , కుమార్ ఆర్మీ , రాజు జొన్నాడ , దర్గా ప్రభాకర్ , అమర్ నాథ్ రెడ్డి , ప్రసాద్ మోహన్ ప్రవీణ్ బక్క రాజు ఎందరుపాడు రవి ప్రేమ్ కుమార్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు, మరియు బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి గారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుర్మార్గులను వెంటనే శిక్షించాలి

## వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకట్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 23 :**వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పుట్టపాడ్ గ్రామంలో తేదీ 21-06-2025 న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ద్వసం చెయ్యడం జరిగింది .ఇట్టి విషయాన్ని మాల మహానాడు జిల్లా కమిటీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం,ఇట్టి విషయంలో నిందుతులను వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని,లేని పక్షంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల సంఘాలతో జిల్లా,పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని, తెలుపడం జరిగింది.అంబేద్కర్ పైన పన్నిన కుట్రలో బాగంగానే చాలా చోట్లలో అంబేద్కర్ పైన,అంబేద్కర్ భావజాలం పైన దాడులు చేస్తున్నారు.ఈ దుర్మార్గానికి పాలుపడిన వారిని చట్ట ప్రకారం వెంటనే అరెస్టు చేసి వారి పైన ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం శిక్షించాలని ఈ రోజు కులకచర్ల పోలీస్ స్టేషన్ లో కాంప్లెట్ చేయడం జరిగింది

ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్,జిల్లా కోశాధికారి బి.రత్నం జిల్లా అధికార ప్రతినిధి,రాములు,జిల్లా సలహా దారులు ప్రేమ్ కుమార్,వసంత్ కుమార్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ వేడుకలు

## నజ్దిక్ సింగారంలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**యాచారం, జూన్ 23 (ప్రజాజ్యోతి):** శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్ పిలుపుమేరకు ఒకే రోజు లక్ష మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నజ్దిక్ సింగారంలో 34,35వ బిజెపి బూత్ అధ్యక్షులు శివారెడ్డి మాధవ చారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేవైఎం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. రవీందర్ రెడ్డి బిజెపి నాయకులు వ్యవసాయ పొలాల్లో, రోడ్డుకు ఇరువైపులా, గ్రామ ప్రధాన కూడళ్ళలో విరివిగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కడారి జంగయ్య యాదవ్, బొల్లు జగదీష్, నందు, శ్రీకాంత్, సాయి,శివ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేయడం భారతదేశానికే అవమానకరం

## చౌడాపూర్ మండలం అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 23 :**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పుట్టపాడ్ గ్రామంలో శనివారం రోజు న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ద్వసం చెయ్యడం జరిగింది.ఇట్టి విషయాన్ని చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్ మండల కమిటీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం,ఇట్టి విషయంలో నిందుతులను వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని,లేని పక్షంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల సంఘాలతో జిల్లా,పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని,తెలుపడం జరిగింది,అంబేద్కర్ పైన పన్నిన కుట్రలో బాగంగానే చాలా చోట్లలో అంబేద్కర్ పైన,అంబేద్కర్ భావజాలం పైన దాడులు చేస్తున్నారు.

ఈ దుర్మార్గానికి పాలుపడిన వారిని చట్ట ప్రకారం వెంటనే అరెస్టు చేసి వారి పైన ఎస్సీ,ఎస్టీ చట్ట ప్రకారం శిక్షి చాలి.ఈ కార్యక్రమం లో చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల ప్రధాన కార్యదర్శి కోసి కుమార్,చింటూ,పరిగి నియోజకవర్గ యువజన సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా జనసంఘ్ వ్యవస్థాపకులు శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**కుల్కచర్ల మండలం జూన్ 23 ప్రజా జ్యోతి** బలిదాన్ దివాస్ లో భాగంగా ఈరోజు కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో పాఠశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ ఘనపూర్ వెంకటయ్య గౌడ్ దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి చౌహాన్ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట్ రామిరెడ్డి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ అని అన్నారు.. జాతీయ ఐక్యత దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహానేత విద్యావేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు అని అన్నారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సందని బిచ్చయ్య, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు చలివేంద్ర మహేష్ దళిత మోర్చా మండల నాయకులు బెందురు ఆంజనేయులు మండల కోశాధికారి కాటనపల్లి ప్రవీణ్ మిద్దె హనుమంతు ప్రశాంత్ బాయికాడి వెంకటేష్ శివ సంతోష్ మరియు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు....

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిది..

**బీజేపీ మండల రూరల్ అధ్యక్షురాలు నీరటి అనసూయ శ్యామ్**



**పరిగి, జూన్ 23 (ప్రజాజ్యోతి) :**దేశం కోసం శ్యామప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదని బీజేపీ పరిగి మండల రూరల్ అధ్యక్షురాలు నీరటి అనసూయ శ్యామ్ అన్నారు. సోమవారం పరిగి మండలం రూప్ ఖాన్ పేట్ గ్రామంలో భాతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు పి.నర్సింలు, జి .సత్యమ్మ, నవీన్, సిద్దు, మహేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రహణ చేస్తే కఠిన చర్యలు



**దోమ జూన్ 23 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని ఉద్దండ్రావ్ పల్లి గ్రామముకు చెందిన 9 మంది బాసుపల్లి నుండి దోమకు వచ్చే వాగులో ఉన్న ఇసుకను అక్రమంగా, ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తమ పొలాల వద్ద ఇసుక డంప్ లుగా నిల్వచేయగా ఇట్టి విషయంపై దోమ పోలీస్ లు ఇట్టి 10 ఇసుక డంప్ లను పట్టుకొని, దోమ మండల రెవెన్యూ వారికి అప్పగించగా, రెవెన్యూ సిబ్బంది పంచనామా నిర్వహించి సీజ్ చేయడం జరిగింది.ఇట్టి 10 ఇసుక డంప్ లను బహిరంగ వేలం వేయడం జరుగుతుందని,అక్రమంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను నిల్వ చేసిన,రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దోమ సబ్ ఇన్స్పెక్టర్ తెలియజేయడం జరిగింది.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన

# దుండగులను కఠినంగా శిక్షించాలి



**గుడాల వెంకటేష్ ముదిరాజ్**

**కుల్కచర్ల మండలం ప్రజా జ్యోతి జూన్23** కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో గుర్తుతెలియని దుండగులు భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగింది. ఈ విషయంపై భారతీయ జనతా పార్టీ కుల్కచర్ల మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్ స్పందిస్తూ దుండగులను వెంటానే శిక్షించాలని నిరసన వ్యక్తం చేస్తూ... లిపుట్టపహాడ్ గ్రామం నుండి కుల్కచర్ల వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశానికే దిక్సూచి అయిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భరతమాత ముద్దుబిడ్డ లిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ద్వాంసం చేయడం సిగ్గుచేటుహెయమైన చర్య అని అన్నారు. అదేవిధంగా అన్నదమ్ముల వాలే కలిసి ఉండె కుల్కచర్ల మండల ప్రజల మధ్యలో కులాల చిచ్చు పెట్టే విధంగా ఉందని అన్నారు.. ఇలాంటి చర్య పునరావృత్తం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలని పోలీస్ వారిని కోరడం జరిగింది...

ఈ కార్యక్రమంలో బిజెపి దిశా కమిటీ అడ్వైజర్ డాక్టర్ జానకిరామ్ చౌహాన్, బిజెపి సీనియర్ నాయకులు చంద్రలింగం , సందని బిచ్చయ్య , బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్ , బిజెపి ఓబీసీ మోర్చా చలివేంద్రం మహేష్ , మండల కోశాధికారి కాటన్ పల్లి ప్రవీణ్, కార్యదర్శి రామచంద్రయ్య , బీజేపీ నాయకులు బెందురు అంజి, హన్మంతు, బైకాడి వెంకటేష్, ప్రశాంత్ ,శివ, శ్రీను , సంతోష్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో కనీస వసతులు మెరుగుపరచాలి

**డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విప్లవ్ కుమార్**

**ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాత పుస్తకాల పంపిణీ**



**యాచారం, జూన్ 23 (ప్రజాజ్యోతి):** మంతన్ గౌరెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విప్లవ్ కుమార్ మాట్లాడారు. విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ మంచి కార్యక్రమం అన్నారు. విద్యార్థులంతా ఉన్నతంగా విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వాలు ప్రైవేట్ పాఠశాలలకు ఇబ్బడి ముబ్బడిగా అనుమతులు ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలను దివాలా తీసేలా చేస్తుందన్నారు. ప్రైవేటు బడులు వ్యాపారమే ధ్యేయంగా పనిచేస్తున్నాయని ఈ క్రమంలో అధిక ఫీజులతో తల్లిదండ్రులని మోసం చేస్తున్నారని హెచ్చరించారు. ప్రభుత్వం ఓవైపు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని చెబుతూ మరోపక్క ప్రైవేట్ పాఠశాలలకు విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడం సరైంది కాదని అన్నారు. ప్రైవేటు బడులని రద్దుచేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బడుల్లో కనీస వసతులు స్కూల్ బిల్డింగు, శౌచాలాయాలు నిర్మించాలని మంచినీళ్ల సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యలపై, నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కిరణ్ కుమార్, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీలు తావునాయక్, అరవింద్ నాయక్, మాజీ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చందు నాయక్, టీచర్లు, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో రింగ్స్ కోసం వెళ్లి కేసుల పాలైన యువకులు

**ఒకే స్కూటీపై 8 మంది యువకులు రైడింగ్**

**స్కూటీపై వెళుతూ జాతీయ రహదారిపై యువకుల హల్చల్**

**స్కూటీ రైడింగ్ వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన యువకులు**

**ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు**

**ఎనిమిది మంది యువకులను అదుపులోకి తీసుకుని, స్కూటీ సీజ్ చేసిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు**



**రాజేంద్రనగర్, జూన్ 23 (ప్రజా జ్యోతి)** సోషల్ మీడియాలో రీల్స్ కోసం 8 మంది యువకులు ఒకే స్కూటీపై రైడింగ్ చేస్తూ కేసుల పాలైన ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.రాజేంద్రనగర్ ట్రాఫిక్ సిఐ రాజేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సైబరాబాద్ కమిషనరేట్ నుంచి సోషల్ మీడియా ద్వారా ఒక ఫిర్యాదు వచ్చింది. ఒకే స్కూటీపై ఎనిమిది మంది యువకులు అతివేగంగా, అజాగ్రత్తగా, వాహనదారులను భయభ్రాంతులను గురిచేస్తూ జాతీయ రహదారిపై స్కూటిని నడుపుతున్నారని ఫిర్యాదు రావడంతో ఫిర్యాదు ఆధారంగా స్పెషల్ టీం ఏర్పాటు చేసి స్కూటి నెంబర్ ఆధారంగా బైకును గుర్తించి దానిపై ప్రయాణించిన ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని, స్కూటీ సీజ్ జరిగిందన్నారు. వారిని విచారించగా సోషల్ మీడియాలో రీల్స్ చేయడానికి గగన్ పహాడ్ నుండి సాతంరాయ్ వరకు ఒకే స్కూటీపై ఎనిమిది మంది యువకులు ప్రయాణిస్తూ బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. అదుపులోకి తీసుకున్న ఎనిమిది మందిపై తగు చర్యలు తీసుకోవడానికి ఆర్జీఐఏ పోలీసులకు అప్పగించడం జరిగిందన్నారు.

# పేదల కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన బీమ్ భరత్

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసిన భీమ్ భరత్







**చేవెళ్ల జూన్ 23(ప్రజా జ్యోతి):** పేదవారి సొంతింటి కలను నేరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన బీమ్ భరత్ అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం నారెడ్లగూడ, దామర్లపల్లి, షాబాద్ లోని అంబేద్కర్ కాలనీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన పేదవారికి సొంత ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సొంత ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం ఐదు లక్షలు ఆర్థిక సాయం అందిస్తుందని వచ్చి ఆర్థిక సంవత్సరానికి గాను ఒక్కో నియోజకవర్గానికి 3,500 కేటాయించిందని మొదటి విడతలో సొంత జాగా ఉన్న వారికే ఇండ్లను కేటాయిస్తుందని వచ్చే విడుదల నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి ఐదు లక్షలతో ఇల్లు నిర్మించనుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీల కోసం అదనంగా లక్ష రూపాయలు సాయం అందిస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు, చెన్నయ్య, మాజీ సర్పంచ్ రవీందర్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు పెంటారెడ్డి, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప, వైస్ ప్రెసిడెంట్ నస్రిన్ బేగం, కవిత సేవాదళ్ చేవెళ్ల అసెంబ్లీ అధ్యక్షుడు రామచందర్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీ రామ్ రెడ్డి, నర్సింలు గౌడ్, అత్తర్ పాషా, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, బందయ్య వేణు, వెంకటయ్య, సత్యనారాయణ, నర్సింలు, మల్లేష్, బొబ్బిలి లింగం, నర్సింలు, వెంకట్, అస్మత్ పాషా, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ అశ్విని, తొంట వెంకటయ్య, ఎంపిటిసి అశోక్ రాహుల్ సెట్, నవీన్ బర్క సాయన్న, మాజీ సర్పంచ్ ముక్కు రవికుమార్, బర్క వెంకటయ్య, గూడూరు మహేష్, శ్రీ రామ్ రెడ్డి, యాదయ్య, అంజయ్య, మిట్ట రామ్ రెడ్డి, బర్క వెంకటేష్, భీమయ్య, యాదయ్య ముక్కు అశోక్, మిట్ట గోవింద్ రెడ్డి, మహేందర్, బల్వంత్ రెడ్డి ఆంజనేయులు, వెంకటేష్ చారి, జంగయ్య వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో మండల విద్యాధికారి సమావేశం





**పరిగి, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలకు వారి యాజమాన్యాలతో మండల విద్యాధికారి ఎం. గోపాల్ జడ్పిహెచ్ఎస్ నెం.1, పాఠశాలలో సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ లతో ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమైనందున ఆయా పాఠశాలలకు గుర్తింపు పత్రాలు, రికగ్నైజేషన్ ఈటీఆర్ కాపీ తోపాటు అప్గ్రేడ్ అయిన పాఠశాలలలో అదనపు తరగతులు నిర్వహించడానికి అనుమతి ఉన్నట్లయితే మాత్రమే అదనపు తరగతులు కొనసాగించాలని సూచించారు. ఒకవేళ పాఠశాల రికగ్నైజేషన్ గుర్తింపు పత్రాలు లేకుండా పాఠశాల యాజమాన్యాలు పాఠశాల కొనసాగిస్తే అటువంటి పాఠశాలలను సీజ్ చేసి పై అధికారులకు సమాచారం అందించి పాఠశాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పాఠశాల ప్రాంగణాలలో పాఠ్యపుస్తకాలు నోటు బుక్కులు విక్రయించడం చేయరాదని సూచించారు. పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు విక్రయించడానికి పాఠశాల నుండి 100 మీటర్ల దూరంలో ప్రైవేటు షాపులలో ట్రేడ్ అండ్ లైసెన్స్ సర్టిఫికెట్ ఉన్న షాపులలో ఉండాలని, ఒకవేళ ట్రేడ్ అండ్ లైసెన్స్ సర్టిఫికెట్ గుర్తింపు పత్రాలు లేకుండా పాఠ్య పుస్తకాలు నోట్ బుక్కులు విక్రయించినట్లయితే షాపు యాజమాన్యాలపై చర్యలు చేపడతామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఖచ్చితమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని మండల విద్యాధికారి ఏం గోపాల్ స్పష్టం జరిగింది.

## ప్రజావాణిలో అక్రమ సెల్లార్‌లపై జిహెచ్ఎంసి కమీషనర్‌కి ఫిర్యాదు చేసిన మిద్దెల మల్లారెడ్డి



**శేరిలింగంపల్లి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో అయ్యప్ప సొసైటీలో అసలే అక్రమ కట్టడాలు ఆపైన అనుమతులు లేని భారీ సెల్లార్ గుంతలు తవ్వకాలు వర్షాకాలంలో ఎలాంటి గుంతలు తవ్వకూడదు అని నిబంధనలు ఉన్నప్పటికీ అయ్యప్ప సొసైటీ ప్లాట్ నెంబర్ 39 కి ఎదురుగా భారీ సెల్లార్ గుంత తవ్వుతున్నారు అలాగే ప్లాట్ నెంబర్ 133 లో కూడా సెల్లార్ తవ్వుతున్నారు ఇది ఎంతవరకు కరెక్ట్ అని నేను జిహెచ్ఎంసి అధికారులను ప్రశ్నిస్తున్నాను జిహెచ్ఎంసి ఉప కమిషనర్ మోహన్ రెడ్డి కి నేను వాట్సాప్ ద్వారా ఇట్టి అక్రమ సెల్లార్ గుంతలను తెలియపరిచాను.ఇది ఎంతవరకు సబబు ఇది తమరి సొంత ఫోను కాదు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ ఇది ప్రజల సమస్యలను తమరికి వెంట వెంటనే తెలియపరస్తుంటే నా ఫోన్ నంబరు బ్లాక్ చేశారు. తమరికి మేము ప్రజల సమస్యలను ఎలా తెలుపాలో తమరే మాకు సెలవియ్యాలి ఏది ఏమైనాప్పటికీ తమరి అధికారులను పంపించి పరిశీలించి వర్షాకాలం వెళ్లే వరకు ఇట్టి అక్రమ సిలార్ గుంతలను వెంటనే నిలిపివేయాలని బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా నేను డిమాండ్ చేస్తున్నాను. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో సెల్లార్ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిసినా ఉదాసీన వైఖరి అవలంబించడం అధికారులకు పరిపాటు గా మారింది. ఇష్ట రాజ్యాంగ ఎల్లాల తవ్వకాలు జరుగుతున్న బల్దియా యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వర్షాకాలం ముగిసే వరకు భవన నిర్మాణాలకు సంబంధించిన సెల్లార్ తవ్వకాలు మహానగర పాలక సంస్థ జిహెచ్ఎంసి నిషేధించింది. ఇందుకు సంబంధించిన మే 30న జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే కమిషనర్ ఆదేశాలను క్షేత్రస్థాయి అధికారులు బే ఖతర్ చేస్తున్నారు చేస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యవేక్షించి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**దోమ జూన్ 23 ( ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని దర్గా దగ్గర ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,రమేష్,మరియు వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు,ముస్లిం సోదరులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరం..

### మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** కుల్కచర్ల మండలంలోని పుట్టపహాడ్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, మేధావి బడుగు బలహీన వర్గాల పెన్నిధి, మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంబడే పట్టుకొని చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అధికారులను డిమాండ్ చేసారు.

ఆనాడు అంబేద్కర్ రాజ్యాంగం రాయకుంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చేదే కాదు అని తెలిపారు, ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం అని, దీని పైన విచారణ జరిపి, ఇలాంటివి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని మహేష్ రెడ్డి తెలిపారు.